తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
24 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :






# చేనేతపై చిన్న చూపు..

- అతిపెద్ద రంగానికి అరకొర సహాయం !
- అందుబాటులో ధర.. నాణ్యమైన చీరలకు అడ్డా గద్వాల!

**దేశంలోనే అతిపెద్ద చేనేత రంగానికి అరకొర.. మగ్గం గుంతల్లో వంగి మక్కల్లో సత్తువ వదిలిపోయింది.. అడ్డం 6 వేల పోగులు, నిలువు 6 వందల పోగులు అంతకంటే ఎక్కువ చేనేత బతుకుల జీవితాల్లో కష్టాలు.. ఆగమవుతున్న చేనేత బతుకులను ఆదుకోవాలని జనం సాక్షితో మొర..**

గద్వాల ప్రతినిధి, మార్చి 23 (జనం సాక్షి)

గద్వాల్, నారాయణపేట్ చీరలు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆదరణ పొందాయి. కంచి,బినారస్ చీరలతో పోల్చితే తక్కువ ధరలకు నారాయణపేట, గద్వాల చీరలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. నైపుణ్యాలను పెంచుకుంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను సరియైన రీతిలో వినియోగించుకుంటే చేనేత వృత్తిదారులకు మంచి భవిష్యత్తు ఉంటుంది కానీ నేడు చేనేత కార్మికుల కళ్లు సాయం కోసం ఎదురుచూపులు చూస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు సంబంధించి 2017 ఏప్రిల్ నుంచి 2024 వరకు రుణాలను మాఫీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్న అర్హులుగా గుర్తించి ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపించారు. జోగులాంబ గద్వాల జిల్లా 1792 మంది అర్హులైన చేనేత కార్మికులను గుర్తించారు. వారికి రుణమాఫీ కింద రూ.11.79 కోట్లు రావాల్సి ఉంది. అందులో రూ. 5.72 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని గద్వాల అల్లంపూర్, ఐజ,వడ్డపల్లి మునిసిపార్టీల పరిధిలోని చేనేత కార్మికుల రుణాలు మాఫీ అయ్యాయి. మండల,గ్రామీణ ప్రాంతాల్లో అమలు కాలేదు అత్యధిక మంది చేనేత కార్మికులు ఉన్న రాజోలిలోని దాదాపు రూ.5 కోట్లమేర రుణమాఫీ కావాల్సి ఉంది.

భారతదేశంలో అతిపెద్ద రంగమైన చేనేత కార్మికులకు రుణమాఫీని ప్రకటించి రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ పూర్తి స్థాయి లో అమలు కాకపో వడంతో కార్మికులు తమ గోడును పోసుకుంటున్నారు. మున్సిపాలిటీల పరిధిలో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిన పల్లె ప్రాంతాల మిగతా8లో



# మినీ సరస్ మేళా ప్రారంభం

**శిల్పారామంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రామీణ మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకం**

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 23 (జనం సాక్షి) : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం శిల్పారామంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రామాభివృద్ధి సంస్థలు,నాబార్డ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "మినీ సరస్ మేళా" ను సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ నెల 29 వరకు నిర్వహించనున్న మినీ సరస్ మేళా ను ప్రజలు పెద్దఎత్తున సందర్శించి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వస్తువులను కొని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన స్వయం సహాయక సంఘాల ద్వారా సుమారు 50 స్టాళ్లను ఏర్పాటు చేశారు గ్రామీణ మరియు పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ఈ స్టాళ్లలో ప్రదర్శించి విక్రయానికి ఉంచారు. ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం కలెక్టర్ కొన్ని స్టాళ్లను సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. సభ్యులతో మాట్లాడి వారి అనుభవాలు, బ్యాంకుల ద్వారా పొందుతున్న రుణాలు, ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ విధానాలు, ఆదాయం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని మిగతా3లో

# ఫార్మ్ మెకనైజేషన్ లక్ష్యాలను వేగంగా సాధించాలి

- వ్యవసాయ యాంత్రీకరణతో రైతులకు అధిక ఆదాయం
- ఫార్మ్ మెకనైజేషన్, తేనెటీగల పెంపకం పథకాలపై సమీక్ష
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, మార్చి 23 (జనం సాక్షి)
ఫార్మ్ మెకనైజేషన్ లక్ష్యాలను వేగంగా సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్‌డీఏ శాఖల అధికారులతో జిల్లాలో అమలవుతున్న ఫార్మ్ మెకనైజేషన్, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి, తేనెటీగల పెంపకం కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ మిగతా5లో






# అక్రమ ఇసుక డంపు సీజ్

నిజాంపేట: మార్చి 23, జనం సాక్షి
నిజాంపేట మండలం కే వెంకటాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును సోమవారం తహసిల్దార్ శ్రీనివాస్ సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఇసుకను నిల్వచేసిన, తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణ అవసరాల కోసం అందజేస్తామని వెల్లడించారు.

# పది పరీక్షలు పారదర్శకత బాధ్యత అధికారులదే..



**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, మార్చి 23 (జనం సాక్షి)
జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు పారదర్శకంగా నిర్వహించే బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల శ్రీ సాయి కృష్ణ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. మిగతా7లో



## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

– సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్

నాగర్ కర్నూల్, మార్చి 23 (జనంసాక్షి): స్వాతంత్ర సమరయోధుడు విప్లవ పోరాటాలకు స్ఫూర్తి షహీద్ భగత్ సింగ్ అని, వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. సోమవారం బిజీనాపల్లి మండల కేంద్రం లోని పూలె అంబేద్కర్ చౌరస్తాలో 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, దేశ స్వతంత్రం కొరకు 31 సంవత్సరాల వయస్సు లోనే ఉరికంబాన్ని ఎక్కినా మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఒక కులం ఇంకొక కులాన్ని, ఒక మతం ఇంకొక మతం, ఒక వర్గం ఇంకొక వర్గాన్ని దోచుకొని సమాజం కోరుకున్న వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, శ్రీశైలం, మల్లేష్, రాజు, రమేష్, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : బిజెపి



పెంట్లవెల్లి, మార్చి 23 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తున్న బీజేపీ ప్రజాప్రతి నిధులను, నాయకులను అక్రమంగా ఇళ్లలోకి వెల్లి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం బిజెపి నేతలు అన్నారు. జిల్లా అధ్యక్షులు మూలే భరత్ చంద్ర, మాజీ మండల అధ్యక్షులు ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మూలే వెంకటేష్,మాధవస్వామి నగర్ సర్పంచ్ కంటే వెంకటస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పెంట్లవెల్లి వార్డు సభ్యులు కొత్తపేట కురుమూర్తి,సింగవరం వార్డు సభ్య లు కుమార్,రామస్వామి,బీజేపీ నాయకులు లెంకపల్లి రవి,ఎల్లస్వామి,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



కొల్చారం, మార్చి 23, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని సీతారాం తాండ చెందిన మలవత్ రాజు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. మలవత్ రాజుకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి లక్ష రూపాయల ఎల్ఓసిని అందజేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎంపీ జన్మదినం .. మాతకు పూజలు

పాపన్నపేట, మార్చి 23 (జనంసాక్షి) :
మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం పాపన్నపేట భాజపా శ్రేణులు ఏడుపాయల వనదుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం

**సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి**

ఊర్కొండ మార్చి 23, (జనం సాక్షి) ప్రజల సౌకర్యార్థం తాగునీటి సమస్య పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నాని సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామ పంచాయతీ ప్రజల తాగునీటి కష్టాలకుగత కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం సర్పంచ్ దృష్టికి వచ్చింది. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో బోరు బావి వేసి కొత్త మోటార్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని" హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. తమ నీటి సమస్యను గుర్తించి, తక్షణమే స్పందించి కొత్త మోటార్ ఏర్పాటు చేసిన సర్పంచ్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మ, ఉపసర్పంచ్ దుబ్బ భాగ్యరాణి శివ, వార్డు సభ్యులు కొమ్ముగోని వెంకటయ్య గౌడ్, యెన్నం కిషోర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి ఖగనాథ రెడ్డికి ఘనంగా నివాళులు



ఎర్రవల్లి, మార్చి 23 (జనం సాక్షి):
ఉమ్మడి ఇటిక్యాల మండలం జడ్పిటిసిగా పనిచేసిన దివంగత ఖగనాథరెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు, కోడలు మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రిగారైన ఖగునాతురెడ్డి ఇటిక్యాల మండలం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లికౌన్సిలర్ యుగంధర్ రెడ్డి, మాజి సర్పంచు రవీందర్ రెడ్డి బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లల భద్రత గురించి శ్రీరంగాపూర్ ఎస్ఐ హిమబిందు

శ్రీరంగాపూర్ మార్చ్ 23 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం వల్ల వారు ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అమ్మాయిలు ఆన్లైన్‌లో తెలియని వ్యక్తులతో మాట్లాడి మోసపోతున్నారని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచి, వారితో స్నేహంగా ఉండాలని సూచించారు. వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగితే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం : ఆనంద్



కృష్ణ, మార్చి 23 (జనం సాక్షి): కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో భగత్ సింగ్ 95 వైట వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ యూద్దోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం. విద్వేషాలు సృష్టించే బీజేపీ నేతలు వాళ్లే దేశభక్తులుగా ప్రచారం చేసుకుంటూ దేశాన్ని దేశ సంపదను పెట్టుబడి దారులకు అమ్మేయడమే వాళ్ళ పనిగా పెట్టుకున్నారు. ఈ అంశాన్ని బయటికి రాకుండా యువతను, ప్రజలను మభ్య పెట్టడానికి దేశ భక్తి పేరుతో చిచ్చులు పెట్టడం జరుగుతున్నది. ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వాళ్ల భవిష్యత్తుని అంధకారం చేస్తున్నారు. డ్రగ్స్ గంజాయి మద్యం విచ్చలవిడిగా సరపరా చెయ్యడం వలన ప్రజల బతుకులు చిత్రమవుతు న్నాయన్నారు.. ప్రజా వ్య తిరేక విధానాలను ప్రేరే పిస్తుందనీ యువతషాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో మతో న్మాదానికి వ్యతిరేకంగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపుని చ్చారు. వెంకటేష్, కుమ్మరి మల్లప్ప, నక్క తాయప్ప, జి అశోక్, నూకుల నాగేష్, వి వెంకటేష్ పాల్గొన్నారు.

## పులకుర్తి తిరుమల్ రెడ్డి చిత్రపటానికి నివాళులు



అయిజ జనం సాక్షి :
అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా నేత, రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన, మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ వైస్ చైర్మన్ మాల నర్సింలు, ఆయన అభిమానులు. చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, మా రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా నేర్పిన విలువలు, ప్రజా సేవ నిరంతరం మా వెంటనే ఉంటాయని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది. ఆయన ఆశయాలను లక్ష్యాలను తూచ తప్పకుండా పాటిస్తూ ప్రజల కోసం పనిచేస్తామని,ఆయన ఆశయాలే మాకు ఆదర్శవంతమని ,మా గురువు గారి ఆశయాలను పాటించి ముందుకు తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్బేమల్‌లో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

న్యాల్ కల్, మార్చ్ 23, (జనం సాక్షి) : పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి అనుభవ స్పందన లభించింది. సోమవారం మండలంలోని కల్బేమల్ గ్రామంలో.. మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ (సూరారం) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శివకుమార్ అధ్యక్షతన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానికులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన రోగులు పదుల సంఖ్యలో తరలివచ్చి చికిత్సలు చేయించుకున్నారు. ఆసుపత్రి వైద్య బృందం వివిధ రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేసిన అనంతరం మందులను అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమయ్యే పలువురి రోగులను గుర్తించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో హైదరాబాదులోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం వైద్య బృందం తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ షేక్ గౌస్, డాక్టర్ సౌజన్య, శిబిర నిర్వాహకులు వెంకట్, సిబ్బంది దత్తు, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ రాములపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

కోహెడ మార్చి 23 (జనంసాక్షి)

మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరం లో జనరల్ మెడిసిన్, ఆప్తాలజి, అలాగే గైనకాలజీ కి సంబంధించిన డాక్టర్స్ పరీక్షలు నిర్వహించి దాదాపు 170 మందికి పైగా పేషెంట్స్ ఈ యొక్క వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ మా శ్రీరాములపల్లి గ్రామానికి వచ్చి ఎంతోమందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అలాగే మందులు కూడా ఉచితంగా అందించినటువంటి సన్ రైజ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాల్‌కల్ భాజపా శ్రేణుల ముందస్తు అరెస్ట్



న్యాల్ కల్, మార్చ్ 23, (జనం సాక్షి) : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లనున్న మండల భాజపా శ్రేణులను ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం జరుగనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పలువురు భాజపా శ్రేణులు తరలి వెళ్లనున్నారనే ముందస్తు సమాచారంతో సోమవారం తెల్లవారు జామున్నే స్థానిక హద్నూర్ పోలీసులు భాజపా ముఖ్య శ్రేణుల ఇండ్లకు చేరుకొని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గంగ్వార్ మల్లేష్, న్యాల్ కల్, ముంగి, వడ్డీ, రత్నాపూర్, హద్నూర్, గుంజేట్టి, తదితర గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టులతో తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలను ఆపలేరని, ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని పార్టీ అధ్యక్షుడు గంగువార్ మల్లేష్ అన్నారు.



## మున్సిపల్ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి**

తూప్రాన్ మార్చి 23 ( జనం సాక్షి): మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలనీ 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రజిని రవీందర్ గౌడ్ వినతిపత్రం సందర్భంగా మాట్లాడారు. వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులందరికి డిఏ అమలు చేయాలని, మరణించిన కార్మికుల దహన సంస్కరాలకు రూ.30,000/లు ఇవ్వాలని, ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యో గులు, కార్మికులకు పిఆర్సిలలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ పేని కనీస వేతన ంగా చెల్లిస్తున్న అనవాయితీ ఉంది. కానీ గత ప్రభుత్వం జీవో నెం.60 ప్రకటిం చినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారీ వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించకపోవడంతో 11వ పిఆర్సి నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19, 000/-లు, రూ.22,900/-లు, రూ.31, 040/-లను కేటగిరీల వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామినిచ్చింది. రెండు రెండు సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదు. 2వ పిఆర్సి లోనైన కనీస వేతనం రూ.26,000/లుగా నిర్ణయించి కేటగిరీల వారిగా అమలు చేయాలి. వివిధ ప్రభుత్వం శాఖలలోని వారికి అమలు చేస్తున్న విధంగా మున్సిపల్ కార్మికులందరికి డిఏ అమలు చేయాలనీ అన్నారు. రేపు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్మికులందరూ విజయ వంతం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు బాబు ,సురేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు కేటాయించాలి

**- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్**

సంగారెడ్డి టౌన్ మార్చి 23 (జనం సాక్షి)

రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేలకోట్లు కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికులకు జరిగిన అన్యాయం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్‌లు మాట్లాడారు. 2026-27 బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఈ బడ్జెట్ సమావేశాల్లో గీత కార్మికులకు ఉపాధికి గౌడ కులస్తుల సంక్షేమం కోసం 5000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత వృత్తి ప్రమాదంలో మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచుతాం అన్నారు. సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ నాయకులు రామా గౌడ్ ,యాద గౌడ్, చెన్నా గౌడ్ నరసింహ గౌడ్ అంజా గౌడ్ వెంకటేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ సరస్ మేళా ప్రారంభం

శిల్పారామంలో మినీ సరస్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, డి.ఆర్.డి.ఎ, నగర పాలక సంస్థ ఇతర ,శాఖల అధికారులను ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్టాళ్లు ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ మరియు ప్రోత్సాహం కల్పించడమేనని పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. దీంతో వారు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. శిల్పారామం ఒక మంచి పర్యాటక స్థలం కావడంతో, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సాయంత్రం వేళల్లో ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని సూచించారు.

అలాగే సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఆనందంగా గడపవచ్చని తెలిపారు. ఈ మినీ సరస్ ఎగ్జిబిషన్‌లో స్వయం సహాయక సంఘాల స్టాళ్లతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'భరోసా', వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ క్యాంప్, బి.సి సంక్షేమ శాఖ, ఎస్‌బిఐ బ్యాంక్ స్టాళ్లు ఏర్పాటు చేసి, వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి,డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, నాబార్డ్ ఎ.జి.యం డి.ఈ. రవిశంకర్ , డి.డి.యం.షణ్ముఖ చారి,జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం. యాదయ్య, ఎల్.డి.యం. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావుకు స్వాగతం పలికిన వేణుమాధవ్

సదాశివపేట మార్చి 23(జనం సాక్షి)

బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్ రావు ఝూరా సంఘంలోని కేతకి సంగమేశ్వర దేవాలయంలో పూజలు చేయడానికి వెళుతున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు నెమలి కొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. సోమవారం సదాశివపేట బైపాస్ రోడ్ లో హైదరాబాద్ నుండి ఝూరా సంఘం వెళ్తున్న బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింలు, నందు, రాము, నవీన్ తదితరులు ఉన్నారు.



## మంజీరనదిలో చేపల మృతిపై చర్యలు తీసుకోవాలి

**- మంజీరాను కాలుష్యం నుండి కాపాడాలి : సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు**

సంగారెడ్డి టౌన్ మార్చి 23 (జనం సాక్షి)

మంజీర నదిలో చేపల మృతికీ కారణం అయినా కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలుష్యం బారిన పడి పెద్ద ఎత్తున మంజీరా నది కలుషితమవుతుందని విమర్శించారు. మంజీరా లో కంపెనీల కాలుష్యం వల్ల చేపలు, జీవరాసులు పెద్ద ఎత్తున చనిపోతున్నాయన్నారు. పశువులకు, వ్యవసా యానికి నీళ్లు కూడా పూర్తిగా కలుషితం అయిపోతున్నాయని అన్నారు. పాల్పనూరు, వెండికోల్, అంగడి పేట, లింగంపల్లి గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కాలుష్యం పై చర్యలు తీసుకోవాల్సిన పిసిబీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మంజీరా పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం



చేస్తామని అన్నారు. నాయకులు అశోక్, రమేష్ గౌడ్,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ ఎంపీ రఘునందన్ రావు వందేళ్లు చల్లగా ఉండాలి

తూప్రాన్ మాజీ 23( జనం సాక్షి): మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మంది చల్లగా ఉండాలని కోరుకుంటున్నాట్లు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు గైడ్ శంకర్ ముదిరాజ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంఘం సత్తయ్య రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజులు పేర్కొన్నారు. రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ గారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిగం సత్తయ్య ,రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ గారు,మనోహరాబాద్ బిజెపి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ దండుపల్లి గ్రామ వార్డు సభ్యులు ఉసిరికపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఐదు ఎకరాలకు పరిమితం చేయాలి

మక్తల్, మార్చి 23 (జనంసాక్షి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం ఇస్తున్న రైతు భరోసా కుటుంబ యూనిట్ గా కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా విజ్ఞప్తి చేశారు. యాసంగి రైతు భరోసా ఒక ఎకరాకు 6000 వేలు రైతుల ఖాతాలలో జమ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి ధన్యవాదాలు తెలిపారు. మిగితా డబ్బులు కూడా వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. ఖరీఫ్, యాసంగి సీజన్లో సరి అయిన సమయానికి రైతు భరోసా వేయాలని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన ఈ పథకాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

– మాజీ ఎంపిటిసి వెంకటేష్

కృష్ణ మార్చి 23 (జనం సాక్షి): హామీలు నెరవేర్చమంటే అక్రమ అరెస్టులా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను గురించి ప్రశ్నిస్తే అర్ధరాత్రి అరెస్టులా అంటూ కృష్ణ మండలం గుడేబల్లూర్ మాజీ ఎంపీటీసీ కొంకణ్ వెంకటేష్ మండిపడ్డారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా సోమవారం ఉదయం ఆయనను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోయి తప్పి పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నరనీ అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడి పెడితే దొంగల్లా అర్ధరాత్రి పోలీసు లతో అరెస్ట్ చేయిస్తారా ఖబర్దార్ గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరనీ ముఖ్యమంత్రి గుర్తించాలని అన్నారు.



# ఉరి కొయ్యను ముద్దాడిన నిజమైన దేశభక్తుడు భగత్ సింగ్



మక్తల్, మార్చి 23 (జనంసాక్షి)
షహీద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నారాయణపేట రోడ్డు చౌరస్తాలో పిడిఎస్ యూ, పివైఎల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాహిద్ భగత్ సింగ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ దాస్య శృంఖలాలను ఛేదించడం కోసం బ్రిటిష్ పాలన వలసవిముక్తి, స్వేచ్ఛ స్వతంత్రాలుకావాలని, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను ఎదురొడ్డి పోరాడిన గొప్ప దేశభక్తుడు షహీద్ భగత్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సిద్దు, కే ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి, మహేష్, ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడుఏ జీ భుట్టో, బి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజం నూతన కమిటీ ఎన్నిక



సదాశివపేట మార్చి 23(జనం సాక్షి)
సదాశివపేట మండల వీరశైవ లింగాయత్ సమాజం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో మండల వీరశైవ లింగాయత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సదాశివపేట మండల వీర శైవ లింగాయత్ అధ్యక్షుడిగా పట్లోళ్ల నాగేశ్వర్ పాటిల్, గౌరవ అధ్యక్షుడు గా ఏదుల సంగమేశ్వర్, ఉపాధ్యక్షుడు కర్నే అంజన్న, ప్రధాన కార్యదర్శి కోహిర్ భవాని ప్రసాద్, కోశాధికారి ఏదుల కిరణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ పడమటి అంజన్న, సంయుక్త కార్యదర్శి గణపురం నాగరాజ్, కార్యవర్గ సభ్యులు పట్లోళ్ల దత్తాత్రి, రాయిపల్లి విద్యాసాగర్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు,సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చాట్ల నరేందర్ పాటిల్, గంతల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఆన్లైన్ దరఖాస్తుకు తేదీని పొడిగించాలి



సంగారెడ్డి టౌన్ మార్చి 23 జనం సాక్షి
ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సిన తేదీని పొడిగించాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా డిఆర్ఓ పాండు కి (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతి

ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు (విద్యుత్తు ద్విచక్ర మూడు చక్రాల వాహనాలు మరియు సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ మరియు వ్యవసాయ సంబంధిత పరికరాలు) ఇచ్చేందుకు ఈ నెల 17 నుండి 24 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తేదీలు ప్రకటించిందని కానీ వరుసగా పండుగలు, సెలవు దినాలు రావడంతో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు తీసుకోవడానికి తగిన సమయం లేదని దీంతో అనేకమంది దరఖాస్తు చేసుకోలేదని ఆన్లైన్ దరఖాస్తులకు ఇంకా రెండు రోజులే గడువు ఉండగా దరఖాస్తు చేసుకోలేని లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు రుణాలు పొందేందుకు దరఖాస్తుదారులకు తమ దరఖాస్తులు ఇచ్చేందుకు ఈనెల 24వ తేదీ నీ మరికొన్ని రోజులు పొడిగించాలని అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.శివకుమార్ నాయకులు సురేష్ శ్రీనివాస్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం ఇవ్వాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం, మార్చి 23,(జనం సాక్షి):
సింగూరు ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమస్యలపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో గట్టిగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సింగూరు ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న రైతులు, గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం, పునరావాసం అందలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా కుటుంబాలు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. అలాగే, ప్రాజెక్ట్ నీటి వినియోగంలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారు.

## ప్రత్యేక వైద్య శిబిరం

– వైద్యాధికారి – డాక్టర్ సింధు



వెల్దండ మార్చి 23 (జనంసాక్షి):
వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2026 మార్చి 24న మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహి స్తున్నారని వైద్యాధికారి డాక్టర్ సింధు తెలిపారు. స్త్రీల వ్యాధు లకు సంబంధించిన వైద్య నిపుణులు, చిన్న పిల్లల వ్యాధులకు, సాధారణ వ్యాధులకు, ఎముకల వ్యాధులకు, కంటి సంబంధిత వ్యాధులకు, దంత సంబంధిత వ్యాధుల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, కావున వెల్దండ మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు,రోగులు పాల్గొనగలరని కోరారు.



## గాలికుంటు టీకాలతోనే పశువులకు రక్షణ

వెల్దండ మార్చి 23 (జనంసాక్షి) : పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి రాజేష్ అన్నారు. మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో సోమవారం పశు వైద్య సిబ్బంది నరసింహ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. వార్డు సభ్యులు రమేష్, రైతులు కేశమోని వెంకటయ్య, కేశమోని సైదులు, గోపాల మిత్రలు కలకొండ మొగులయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## 25న పాలెంలో మెగా వైద్య శిబిరం

**– పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక**

నాగర్ కర్నూల్, మార్చి 23 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా ఈనెల 25వ తారీఖున ఉదయం 9 గంటల నుంచి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలియజేశారు.

## ఈతకు వెళ్లిన బాలుడు..



అయిజ జనం సాక్షి : అయిజ మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో ఆదివారం ఈత కోసం బావికి వెళ్లిన 10 ఏళ్ల బాలుడు వర్ధన్. గల్లంతయ్యాడు. రాత్రి వరకు బాలుడు ఇంటికి రాకపోవడంతో తల్లి, శారద తండ్రి శివారెడ్డి, బంధువులు బావి వద్దకు చేరుకుని గాలింపు చేపట్టినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులు ఎండి ఆర్ఎఫ్ బృందానికి సమాచారం అందిం చడంతో బృందం రాత్రి 11 గంటల సమ యం బాలుడి మృత దేహాన్ని వెలికి తీసినట్లు గ్రామస్తులు తెలిపారు. బాలుడి మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గద్వాల దవాఖానకు తరలించారు.

## కుంట కట్టను పరిశీలించిన అధికారులు

బిజినేపల్లిజనం సాక్షి మార్చి 23 బిజినేపల్లి మండల కేంద్రంలోని జుట్టయ్య కుంట ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తొలగించాలనే ఫిర్యాదుతో సోమవారం తాసిల్దార్ మునిరుద్దీన్, ఇరిగేషన్ ఈ ఈ కురుమయ్యలు కుంటకట్టను పరిశీలించారు. కుంటకట్టను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేందుకు మంగళవారం బిజినేపల్లి స్థానిక ఎస్సైకి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఇట్టికుంట కట్టను పరిశీలించిన వారిలో డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, గిర్దావరి అనురాధ, సర్వేయర్ నవీన్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.



# ఎక్కడికక్కడే బిజెపి నేతల అరెస్ట్



నారాయణపేట మార్చి 23(జనం సాక్షి): ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు. నాగురావు నామా జీ మాట్లాడుతూ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అక్రమ అరెస్టులతో గొంతు నొక్కలేర ని స్పష్టం చేశారు. అరెస్టులను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

**పేట మండల బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్**

పెద్ద శంకరంపేట్... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ కమిటీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న పెద్ద శంకరంపేట మండల బిజెపి నాయకులను సోమవారం పేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎమ్ అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. బిజెపి నాయకులు అనిల్. ఎర్ర శ్రీహరి సురేష్ శంకర్రావు. తదితరుల ను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



సరైన పరిపాలన అందించడంలో విఫలమైన ఈ చేతగాని ప్రభుత్వం, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని అన్నారు. అక్రమంగా అరెస్టు చేయబడిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, కర్ని స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ రాశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పీకే నరసింహ, కౌన్సిలర్ కృష్ణ, టైలర్ నరేందర్, బ్యాటరీ రాజు, లక్ష్మీపతి, అశోక్ తదితరులు ఉన్నారు.

**బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు**



మాగనూర్ (జనం సాక్షి): భారతీయ జనతా పార్టీ చలో అసెంబ్లీ ధర్నా కార్యక్రమాన్ని కి వెళ్లకుండా ముందస్తు ఇంటిదగ్గర మాగనూరు మండల అధ్యక్షులు జయనంద్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కనకరాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ వాటి మల్లేష్ వారిని ముందస్తు అరెస్టు చేయడం జరిగి ంది. రెండున్నర సంవత్స రాలు నుండి కాలయాపన చేస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని లేదంటే వెంటనే గ్యారెంటీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటాం అన్నారు.

## హామీలు నెరవేర్చమంటే అరెస్టులు



అమీన్పూర్, మార్చి 23(జనం సాక్షి) ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ప్రశ్నిస్తున్న వారిని అరెస్టులు చేస్తున్నారని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా భాజపా ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కి భాజపా నాయకులు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేశారు.

**బీజేపీ నాయకుల అక్రమంగా అరెస్టు** మక్తల్, మార్చి 23 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకముందే, పార్టీ ఆదేశాల ప్రకారం సిద్ధమవుతున్న నాయకులను అర్ధరాత్రి అక్రమంగా పోలిసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రజలకు




**బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు**

బిజెపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి

తెలకపల్లి మార్చి 23 (జనం సాక్షి): చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్నికి వెళ్లకుండా పోలీసులు మండల బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంద చిన్నారెడ్డి మాట్లాడుతూ అవినీతి, అరాచక మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కార్ ను బొంద పెడతామాని అన్నారు. మండల కన్వీనర్ బాబు సాగర్, మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కనుక రమేష్ చెన్నబాబు భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 23(జనం సాక్షి): నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి స్కూల్ పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో కొనసాగుతున్న పరీక్షా సరళిని ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. సోమవారం నాటి పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని ఆరా తీశారు.

## డంపింగ్ యార్డును సందర్శించిన అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ రూరల్ మార్చి23 (జనం సాక్షి) మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ వీరన్నపేట నందు గల చెత్త సేకరణ కేంద్రమును సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్ పరిశీలించారు. చెత్త సేకరణ కేంద్రం (డంపింగ్ యార్డ్)లో తీసుకోవలసిన చర్యలను, అగ్ని ప్రమాదాలను రాకుండా ప్రతి రెండు రోజులకు ఒకసారి నీటిని పొడి చెత్తపై వేసి మంటలు కాకుండా అదుపు చేసేందుకుతగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్మి కంపోస్టు లను పరిశీలించారు. డంపింగ్ యార్డులో పని చేస్తున్న సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోగలరని అదనపు కలెక్టర్ సూచించారు.

## ఫార్మ్ మెకనైజేషన్ లక్ష్యాలను వేగంగా సాధించాలి

ఉత్పాదకతలో గణనీయమైన వృద్ధి సాధించేందుకు ఫార్మ్ మెకనైజేషన్, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి తేనెటీగల పెంపకం పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన ఫార్మ్ మెకనైజేషన్ లక్ష్యాలను వేగంగా సాధించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతిని పరిశీలించి, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు (యుసిఎస్) వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పురోగతి సాధించాలని, రైతులను యాంత్రీకరణ వైపు మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, పవర్ వీడర్స్, పవర్ టిల్లర్స్, బ్రష్ కట్టర్స్, పవర్ స్ప్రేయర్స్ వంటి యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 97 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. వర్షాధార ప్రాంతాల అభివృద్ధి (ఆర్ఏడి) పథకం ద్వారా రైతుల ఆదాయం పెంపు, ఆహార భద్రత, వ్యవసాయ ఉత్పాదకత మెరుగుదల లక్ష్యంగా సమగ్ర వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తున్నామని, ఈ పథకాల అమలులో వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్‌డీఏ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కమర్షియల్ స్థాయిలో తేనెటీగల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలను మహిళా శక్తి పథకం కింద ప్రోత్సహించాలని సూచించారు. డిఆర్డిఏ ఏపీడి సూర్యరావు, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి పాల్గొన్నారు.



## ముళ్ల కంచె తొలగిపు : సర్పంచ్ మద్దిలేటి యాదవ్

శ్రీరంగాపూర్ మార్చు 23 జనం సాక్షి : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని మొదటి వార్డులో శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం భవనం ముందు కట్ట వెంబడి ఉన్న కంప చెట్లను తొలగించమని అవార్డు సభ్యుల విన్నపాన్ని మన్నించి( ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక )కార్యక్రమంలో భాగంగా ఈరోజు కంపచెట్లని తొలగించారు. ఇందుకు సహకరించిన గ్రామ సర్పంచ్ మద్దిలేటి యాదవ్ , మొదటి వార్డు మెంబర్ గూడెం పుష్పలత , మాజీ ఎంపీటీసీ గూడెం ఎల్ల స్వామి ప్రత్యేకధన్యవాదములుదీనితోపాటుగా కట్ట పక్కన ఉన్న గండ ద్వీపం దగ్గర ఒక కరెంట్ స్తంభము, దాని చుట్టూ పక్కల మరమ్మతు చేయించడం జరిగితే వివాహాది శుభకార్యాలు జరిగినపుడు ఉపయోగకరంగా ఉంటుంది. శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించాలని 1 వార్డ్ సభ్యుల తరుపున తెలియజేస్తున్నాము అన్నారు.

## టీజీ సెట్‌లో మెరిసిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు



నాగర్ కర్నూల్, మార్చి 23 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ముగ్గురు అధ్యాపకులు టీజీ సెట్‌లో అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. లైఫ్ సైన్స్ విభాగానికి చెందిన బాదం నరేష్, ఇంగ్లీష్ విభాగానికి చెందిన ఎత్తం రమ్య రెడ్డి అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగంలో టీఎస్కేసీ మెంటర్‌గా పనిచేస్తున్న రామకృష్ణ టీజీ సెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఒకేసారి ముగ్గురు అధ్యాపకులు స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించడంతో కళాశాలలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, టీజీ సెట్ ఉత్తీర్ణులైన అధ్యాపకుల కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని శాలువా మరియు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ మహమ్మద్ ఇర్ఫాన్ అధ్యాపకులు అంజయ్య, వనిత, కోదండరాములు, రామకృష్ణ, దశరథ, ముజఫర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కు నివాళి

మాగనూర్ (జనం సాక్షి): సామ్రాజ్యవాదం మతోన్మాదం పై పోరాడటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలో భగత్ సింగ్ చౌరస్తాలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు భరత్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వాకిటి వెంకటయ్య, గొల్ల నరేష్, రాఘవేంద్ర, పుంజనూర్ మహాదేవ్, మంగలి అశోక్, వాకిటి అంబ్రిస్, సగరం రమేష్, గడ్డం నరసింహులు, వాకిటి హనుమంతు, మంగలి సూర్య ప్రకాష్, హరిజన్ మారుతి, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతకు పాటుపడదాం : సర్పంచ్ కర్ణాటి యాదవ రెడ్డి

తెలకపల్లి, మార్చి 23, (జనం సాక్షి): గ్రామ పరిసరాల పరిశుభ్రతకు అందరం కలిసి పాటుపడదామని గ్రామ సర్పంచ్ కర్నాటి యాదవ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు స్పెషల్ డ్రైవ్ (గ్రామంలో ఉన్న చెత్తా.చెదారం మరియు డ్రైనేజీ, సీసీ రోడ్ల పైన పశువులు గాని, ఇతర వ్యవసాయ పనిముట్లు గాని, అలాగే ప్రభుత్వ స్థలాలలో ఏమైనా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇతర పనులు చేపట్టినట్లయితే వాటిపైన ఫోకస్ పెట్టి తగు చర్యలు తీసుకొనుట, అలాగే ఇతర పారిశుధ్య పనుల పైన గ్రామంలో తిరిగి, గ్రామపంచాయతీ కార్యకలాపాలకు విరుద్ధంగా చేపట్టినటువంటి వారికి తగు చర్యలు తీసుకోనుట మొదలైన కార్యక్రమాల ను సమీక్ష చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు గ్రామ ప్రజా ప్రతినిధులు అందరు కలిసికట్టుగా గ్రామంలో పర్యటించి సమస్యలు ఎక్కడ ఎక్కడ ఉన్నాయో గుర్తించి ఆ సమస్యలను పరిష్కారం కోసం తీర్మానించారు. అదేవిధంగా పోలీస్ శాఖ వారు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదవ రెడ్డితోపాటు ఉప సర్పంచ్ కొమ్ము కిష్టమ్మ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, రేషన్ డీలర్, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, వి బి కే లు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పోస్ట్ ఆఫీస్ బదిలీ చేయొద్దని సర్పంచుల వినతి

వెల్దండ మార్చి 23 ( జనంసాక్షి ) : వెల్దండ మండలం చెదురుపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో గల పోస్ట్ ఆఫీస్ ను బదిలీ చేయొద్దని సోమవారం వనపర్తి పోస్టల్ ఎస్పీకి చెదురుపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని సర్పంచులు వినతి పత్రం అందజేశారు. చెదురుపల్లి గ్రామ సర్పంచ్ ధన్సింగ్ నాయక్, పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ మహిపాల్ నాయక్ ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 4 వేలకు పైగా జనాభా ఉన్నారని, మూడు గ్రామాలకు, 12 తండాలకు పోస్ట్ ఆఫీస్ సేవలు గత 50 సంవత్సరాలుగా అందుతున్నాయని, పోస్ట్ ఆఫీస్ బదిలీ చేయకూడదనే అంశాన్ని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు పోలే అశోక్, తిరుపతయ్య గౌడ్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్ : ఏఎస్ఐ



కొల్చారం, మార్చి 23, (జనం సాక్షి) మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ లక్ష్మిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామ పరిపాలన అధికారి కామిని సంతోష్ కుమార్ ఇచ్చిన సమాచారం ప్రకారం సోమవారం నాడు రాత్రి 01.00 గంటసమయంలో కొల్చారం ఎమ్మార్వో జి పి ఓ కు ఫోన్ చేసి తెలిపినాడు . తుక్కాపూర్ గ్రామ శివారులోని మంజీరా నది లో నుండి ట్రాక్టర్లలో ఇసుక దొంగతనం చేస్తున్నారు అని తెలుపగా వెంటనే ఇట్టి విషయాన్ని కొల్చారం పోలీసులకుతెలుపగా ఏఎస్ఐ ఎం లక్ష్మి సిబ్బంది కానిస్టేబుల్ బి అశోక్, హోంగార్డ్ మల్లేశం తుక్కాపూర్ గ్రామ శివారులోని మంజీరా నదిలోకి వెళ్ళగా గమనించిన ట్రాక్టర్ డ్రైవర్లు అక్కడే ట్రాక్టర్లను వదిలిపెట్టి అక్కడి నుండి పారిపోయినారు. వదిలి వెళ్ళిన ట్రాక్టర్లను పరిశీలించి చూడగా ట్రాక్టర్ యొక్క ఇంజన్ నెంబర్ టా 35 1932, ట్రాలీ కి ఎలాంటి నెంబర్ లేదు టి ఆర్ ట్రాక్టర్ ట్రాలీలో ఇసుకతో నిండి ఉన్నది. అక్కడి నుండి కొద్ది దూరంలో మూడు ట్రాక్టర్లను వదిలిపెట్టి అక్కడి నుండి డ్రైవర్లు పారిపోయారు ఏఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్లను పరిశీలించి చూడగా జాన్ డియర్ ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ ు+ 35 ు 3559 ట్రాలీ నెంబర్ ు+ 35 ు 3560 జన్డియర్ ఇంజన్ నెంబర్ టా 35 ు 8804 ట్రాలీ నెంబర్ టా 35 ు 8805 మరో జన్డియర్ ఇంజన్ నెంబర్ ు+ 15 ఖు = 5846 ట్రాలీ నెంబర్ లేదని తెలిపారు. మూడు ట్రాక్టర్ల ట్రాలీలు ఖాళీగా ఉన్నవి మరియు అక్కడే ఒక పల్సర్ బైక్ వదిలిపెట్టి ఉండగా అట్టి పల్సర్ బైక్ ని పరిశీలించి చూడగా నెంబర్ టా 35 జీ 0235 గలది కలదు. బైకును అక్కడే వదిలిపెట్టి పారిపోయినారు . ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ ను, మూడు ఖాళీగా ఉన్న ట్రాక్టర్లను మరియు పల్సర్ మోటార్ సైకిల్ పోలీస్ స్టేషన్కు కు తీసుకొని రావడం జరిగింది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనానికి ప్రయత్నించిన ట్రాక్టర్ డ్రైవర్ల పై తగు చట్టరీత్యా చర్య తీసుకోగలరని జిపిఓ సంతోష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఎం లక్ష్మి రెడ్డి వెల్లడించారు.



## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నంగునూరు, మార్చ్ 23, (జనం సాక్షి) : నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన భాదరబోయిన శేఖర్ తండ్రి చిన్న శివయ్య వయసు 48 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి లేబర్ అను అతను తేదీ మార్చి 22 ఉదయం 7:30 గంటల సమయంలో బర్రెలకు గడ్డి కోసుకొస్తానని చెప్పి ఇంటి నుండి బావి వద్దకు వెళ్లినాడు, తిరిగి రాత్రి అయినా ఇంటికి రాలేదు అని అతని భార్య మిగతా కుటుంబసభ్యులు అందరూ కలిసి రాత్రి నుండి వెతుకుతుండగా ఈరోజు తేదీ మార్చ్ 23 ఉదయం 7:00 సమయంలో వారి యొక్క పక్క పొలం అయినా పిల్లి నవీన్ యొక్క మొక్కజొన్న చేనులో చనిపోయి ఉండి కనిపించి నాడు. అతని పక్కన కోసిన గడ్డి, కొడవలి ఉన్నాయి. ఇట్టి మరణం పై అను మానం ఉన్నదని బాదరబోయిన శేఖర్ యొక్క భార్య ఉమా ఫిర్యాదు చేయగా ఎస్ఐ రాజగోపాల్పేట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.



## పది పరీక్షలు పారదర్శకత బాధ్యత అధికారులదే..

ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, హాల్ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా చర్యలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు పరీక్షా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేని వ్యక్తులను, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

## పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ వినీత్

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 23 (జనం సాక్షి) :
పదవ తరగతి పరీక్షల సంద ర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ స్కూల్, గర్ల్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని జిల్లా ఎస్పీ వినీత్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చబడుతున్న తీరును సమీక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి అప్రమత్తంగా



ఉండాలని పలు సూచనలు చేశారు. పరీక్షలు సజావుగా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.ఎస్పీ వెంట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఎస్ బి.ఎస్సై సిబ్బంది ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేటకు ఓరగపెట్టిందేమీ లేదు

**- ముమ్మాటికి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వందే**

**- మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య**

నంగునూరు, మార్చ్ 23 , (జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రభుత్వం ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట ప్రాంతానికి ఓరగాబెట్టింది ఏమీ లేదని మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. సోమవారం రోజు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానకి వచ్చి సిద్దిపేట ప్రాంతంపై ప్రజలపై ఆయన కడుపులో ఎంతైతే విషం ఉందో అక్కసు ఉందో అదంతా కూడా బయట పెట్టాడు ఒకవేళ హరీష్ రావు ఆనాడు ఫ్యాక్టరీ 2022లో ప్రారంభించకపోయి ఉంటే ఆనాడు ఈఫ్యాక్టరీపనులుజరగకపోయుంటే 2024లో ముఖ్యమంత్రి అయినాకనే ప్రారంభం అయింది. అంటుండు కదా ఈ ముఖ్యమంత్రి కడుపులో ఎంత విషయం పెట్టుకున్నాడో ఈ ప్రాంత ప్రజలు రైతులు అందరు కూడా చూశారు ఎందుకంటే ఈ ఫ్యాక్టరీ నా నియోజకవర్గానికి ఒకటి కావాలి నేను ఇక్కడి నుంచి ఫ్యాక్టరీ తీసుకపోను కానీ ఇంకో ఫ్యాక్టరీ నేను పెట్టుకుంటా అని మాట్లాడుతా ఉన్నాడు అంటే ఈ ఫ్యాక్టరీ ఏ విధంగా ఉంది ఈ ఫ్యాక్టరీ ఎంత అద్భుతంగా ఉంది ఈ ఫ్యాక్టరీ ఎంత అద్భుతంగా నిర్మాణం అయింది ఈ ఫ్యాక్టరీ ఎంత బాగా నచ్చింది అని అనే దానిమీద నిదర్శనమే ఇది సిద్దిపేటకు వస్తే సిద్దిపేటకు ఏమో ఇస్తాడు అని ప్రజలు రైతులు అనుకున్నారు కానీ ఆయన వచ్చింది ప్రజలకు ఇచ్చి పోయేదందుకు కాదు ఇక్కడ కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ రావు గారు మంత్రిగా ఉన్నప్పుడు ఏం ఏం పనులు చేసిర్రో ఇక్కడ ఏ విధంగా అభివృద్ధి చేశారో దీన్ని చూసి కాపీ కొట్టి ఆయన నియోజకవర్గానికి తీసుకుపోదామని వచ్చిండు అని నిన్న ప్రజాసభలో ఏదైతే మీటింగులో ఆ మీటింగ్ లోనే చెప్పిండు అంటే ఎంత అక్కాసు ఉంది ఆయన కడుపులో ఎంత విషం నింపుకున్నాడు ఈ సిద్దిపేట ప్రాంతం మీద అనేది నిన్న అర్థం అయిపోయింది హరీష్ అన్న అందుకే ఎప్పుడు చెపుతూ ఉంటాడు ఈ ముఖ్యమంత్రి మనమీద విషం పెట్టుకున్నాడు మనప్రాంతానికిజరగాల్సినటువంటి అభివృద్ధి పనులు కూడా అన్ని ఆపుతున్నాడని నిధులన్నీ రానీయడం లేదు ఈరోజు ఉన్న పనులు అన్నిటిని కూడా ఆపేసిండు అదేవిధంగా ఫ్యాక్టరీ ఓపెనింగ్ కి వచ్చి ఎప్పుడో హరీష్ అన్న కేసీఆర్ గారి ప్రభుత్వంలో శంకుస్థాపన అయినటువంటి పనులను పూర్తి చేయాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, చింటు గౌడ్, సుందు పర్శరాములు, చింటు గౌడ్, అరవింద్ యాదవ్, చిన్న తదితరాలు పాల్గొన్నారు.

# సమానత్వానికి విద్యే బాట..

**- విద్యా భారతి పాఠశాలకు రూ.20 లక్షల విరాళం.. - తరగతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే ..**





రామచంద్రాపురం,మార్చి 23(జనం సాక్షి)
విద్య మనిషి జీవితాన్ని మలిచే శక్తివంతమైన సాధనమని, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేది విద్యేనని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో ఉన్న విద్యా భారతి పాఠశాలలో ?20 లక్షల సొంత నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ .. భారతీయ సంస్కృతి, జాతీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి విద్యా భారతి సంస్థలు కృషి చేస్తున్నాయని అభినందించారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవాలంటే పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంచాలని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యసాధనతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన ఎమ్మెల్యేను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి సంస్థ దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, భారతీ విద్యా సమితి అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కార్యదర్శి రవి, టప్ప కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



సంగారెడ్డి, మార్చి 23 (జనం సాక్షి):
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా వేగ వంతంగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 49 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు.



## ప్రజల సమస్యల కోసమే ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**

మెదక్ మార్చ్ 23 (జనం సాక్షి)
సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 23 (జనం సాక్షి) : జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయ కుండా తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జడ్.పి. సీఈఓ, ఇంచార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## మా డబ్బులు మాకు చెల్లించండి

### - ఖిల్లా రైతుల ఆందోళనలు

ఖిల్లా ఘనపురం,23, మార్చి, జనం సాక్షి
మండల కేంద్రంలోని స్థానిక గణప సముద్రం రిజర్వాయర్ పనులను సోమవారం ముంపుకు గురవుతున్న భూభాధితులు రైతులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు వివరాలకు వెళితే ఘనపసముద్రం రిజర్వాయర్ గత మూడేళ్లుగా పనులు జరుగుతున్నాయి, రిజర్వాయర్లో పోతున్న రైతుల భూములకు నేటి వరకు ఎలాంటి నష్టపరిహారాలు అందించలేదు అవార్డు క పిలిచ్చి పది నెలలు దాటుతున్న డబ్బులు రాకపోవడంతో బాధితులు రిజర్వాయర్ పనులను సోమవారం చెరువు దగ్గరికి వెళ్లి అడ్డగించడం జరిగింది. మా భూ నష్ట పరిహారం డబ్బులు మాకు ఇస్తే గాని పనులు జనగనివ్వమని ఈ సందర్భంగా ముంపు బాధితులు నిరసనల కార్యక్రమం చేపట్టారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే మెగారెడ్డి చొరవ తీసుకొని మా డబ్బులు మాకు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రాళ్ల కృష్ణయ్య, నల్లమద్ది రవీందర్ రెడ్డి, గాండ్ల నరేందర్, శేషయ్య, చెన్నయ్య, దోరటి మల్లేష్, ఆది కేశవరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్మిషన్ లేని నల్లమట్టి వండ్రు మట్టి టిప్పర్‌ను పట్టుకున్న పోలీస్ సిబ్బంది

మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండల కేంద్రంలో పోలీస్ కానిస్టేబుల్ వారు బి శివకుమార్, కానిస్టేబుల్ ఆనందు కలిసి తేదీ 22.03.2026 రోజు అందాజా రాత్రి 11:30 గంటల సమయంలో నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా రాయచూరు వైపు నుండి మాగనూరు వైపుకు వస్తున్న మార్గమధ్యలో నల్లగట్టు మారెమ్మ గుడి దగ్గర ఒక టిప్పర్ ఎదురుగా రాగా దాని ఆపి తనిఖీ చేయగా దానిలో నల్ల మట్టి ఒండ్రు మట్టితో నిండి ఉన్నది అట్టి లారీ డ్రైవర్ను విచారించగా అతని పేరు భయ్యా సాహెబ్ సన్ కాంప్లె =/శీ కాందార్ నాందేడ్ మహారాష్ట్ర రాష్ట్రము, ఓనర్ గురించి అడగగా అతని పేరు మాధవరావు రాయచూరు జిల్లా కర్ణాటక రాష్ట్రంగా తెలిపినాడు అట్టి వాహనమును పరిశీలించగా దాని నెంబరు ఝ 32 ణ 7437 గా ఉన్నది ఒండ్రు మట్టిని తరలించడానికి అనుమతి పత్రాలు అడగగా లేవని చెప్పారు. అధిగ ధనార్జన కోసము ఒండ్రు మట్టిని రాయచూర్ నుండి మరికల్ కు తరలిస్తున్నాడని చెప్పినారు. కావున ఎలాంటి అనుమతి పత్రాలు లేని టిప్పర్ను మరియు డ్రైవర్ను పిఎస్ కు తరలించి కేసు నమోదు చేయనైనది ఇచ్చిన ఫిర్యాదు పై మాగనూరు ఎస్సై పి అశోక్ బాబు కేసు నమోదు చేయనైనది. అనుమతి లేకుండా నల్ల మట్టి ఒండ్రు మట్టిని తరలిస్తే కఠిన చర్య తీసుకుంటామని చెప్పారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

### - వరి చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్లి కాళ్లు జారి బావిలో పడి మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణ

రేవల్లి, మార్చి 23 (జనంసాక్షి)
కౌలుకు తీసుకున్న పొలంలో వరి పైరుకు నీరు పారించేందుకు రాత్రి సమయంలో బావి దగ్గరకు వెళ్లి కాలుజారి బావిలో పడి రైతు మృతి చెందిన ఘటన గోపాల్ పేట మండలంలోని తాడిపత్రి గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు తాడిపర్తి గ్రామానికి చెందిన బూత్కూరు శేషయ్య తండ్రి సవరయ్య, (50), వృత్తి:



వ్యవసాయం, తేదీ 22-03-2026 రాత్రి సుమారు 9:00 గంటల సమయంలో తమ గ్రామ శివారులో కౌలుకు తీసుకున్న కిషన్ రావు పొలంలోని వరి చేనుకు బావి నుండి నీరు పారబెట్టుటకు వెళ్లినారు. మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య లక్ష్మి తన చిన్న కుమారుడితో కలిసి పొలం దగ్గరకి వెళ్లి బావి వద్ద పరిశీలించగా, అనంతరం ఆమె చిన్న కుమారుడు, బావ కుమారుడు విజయులు కలిసి బావిలో వెతకగా శేషయ్య శవం బయటపడినది. ప్రాథమికంగా మృతుడు రాత్రి సమయంలో నీరు పారబెడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోవడంతో, నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించబడింది. భార్య లక్ష్మి ఈ ఘటనలో ఎటువంటి అనుమానం లేదని, ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగినదని తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బీజేపి నాయకులు

వెల్దండ మార్చి 23 ( జనంసాక్షి ) :
వెల్దండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నుంచి బిఆర్ఎస్ లోకి చేరికలు ప్రారంభమయ్యాయి. సోమవారం మండల కేంద్రంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్యల సమక్షంలో బీజేపి పార్టీకి చెందిన 8వ వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, గంగాపురం శేఖర్, రోహిత్ సింగ్ లతో పాటు పలువురు యువకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కెసిఆర్ అభివృద్ధి పితామహుడు అని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడు అని పేర్కొన్నారు. కెసిఆర్ 10 ఏళ్లలో జనరంజక పాలన అందించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.



నేడు రాష్ట్రంలో రైతులు, ఉద్యోగస్తులు, రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులు ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎంతోమంది నాయకులు ముందుకు వస్తున్నారని, మున్ముందు ఇంకా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జంగిలి నిరంజన్, వార్డు సభ్యులు జంగిలి ఆనంద్, శేఖర్, ప్రసాద్, వెంకటయ్య, లింగం, జంగిలి యాదగిరి, అంజి మాస్టర్, బక్క నాయక్ పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టకుండా అడ్డు తగులుతూ గొడవలు

గద్వాల టౌన్ మార్చి 23 (జనంసాక్షి)
ఎర్రవల్లి మండలం, బీచుపల్లి గ్రామపంచాయతీలో కొండపేట గ్రామంలో వేణుగోపాల చారి కుల వృత్తి అయిన కమ్మరి పని చేసుకుంటూ గత 30 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నాడు.కలకమైన కమ్మరి పని తగ్గుతుండడం వలన వెల్డింగ్ పనులు చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలలో భాగంగా ఇంద్రమ్మ ఇల్లుకు అర్హుడని అట్టి ఇల్లును కట్టుటకు తన గత 30 సంవత్సరాలుగా కుమ్మరి పని చేసుకునే స్థలాల్లో ఉన్న షెడ్యూ తొలగించి శుభ్రం చేసే క్రమంలో పక్కనున్నటువంటి గడ్డం రామాంజనేయులనే వ్యక్తి మరియు ప్రభుత్వ టీచర్ అయిన సుందర్ రాజు వ్యక్తి ఇద్దరు వచ్చి ఆ స్థలం మాది అని గొడవ చేస్తున్నారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ కి రాతపూర్వక ఫిర్యాదు చేశామని అన్నారు.ఎర్రవల్లి మండల ఎంపీడీవో స్థలాన్ని



పరిశీలించారని అట్టి వ్యక్తులను అధికారులు మీ దగ్గర ఇట్టి స్థలంకి సంబందించి ఏమైనా పత్రాలు ఉంటే సమర్పించాలని అడగగా,ఇప్పటివరకు వారు ఎలాంటి పత్రాలు సమర్పించలేదని అన్నారు.నా దగ్గర అట్టి స్థలం సంబంధించి అన్ని పత్రాలు అధికారులకు సమర్పించామని అన్నారు.అయినా కూడా పదేపదే వాళ్ళు వచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టకుండా అడ్డు తగులుతూ గొడవ చేస్తున్నారని అన్నారు.ఇట్టి విషయమై కలెక్టర్లను కలిసి నాకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

# వెయ్యి బీడీలకు రూ:400/-లు ఇవ్వాలి

అమరచింత జనం సాక్షి మండల ఐ.ఎన్. టి.యు. సి. అధ్యక్షులు సంగెపాగు దాసు. బీడీ కూలి రేట్ల పెంపు కు యాజమాన్యానికి కార్మికులకు గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం మార్చి నాటికి ముగుస్తుండడంతో నూతన వేతన ఒప్పందం గురించి బీడీ కార్మిక




యాజమాన్యాలకు ఐ ఎన్ టి యు సి తరపున పలు డిమాండ్లతో నోటీసు ఇవ్వడం జరిగింది. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా బీడీ కూలి రేట్లు పెంచాలని , ఆకు జరిమానాల పద్ధతి ఎత్తివేయాలని, ప్రావిడెంట్ ఫండ్ లో గల లోపాలను సరి చేయడానికి ఈ యాజమాన్యమే బాధ్యత తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో బీడీ కార్మికులకు ఆసుపత్రి సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్లతో చిన్న చింతకుంట లోని బీడి కంపెనీ యాజమాన్యాలకు నోటీసు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్. టి. యు.సి..రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటేరి బోరింగ్ శ్రీనివాసులు అమరచింత మండల ఐ.ఎన్. టి.యు.సి .నాయకులు పెద్ద బాలరాజు,జానిష్ట్,సవరన్న, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతపై చిన్నచూపు..

కార్మికుల రుణాలు నేటికీ మాఫీ కాకపోవడం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆ ప్రాంతాలలోని చేనేత కార్మికులకు మాత్రమే రుణమాఫీ. ఎన్నికల కోసమే చేసినట్టు తెలుస్తుంది. పల్లెల్లో నీ చేనేత కార్మికులకు ఇటు రుణమాఫీ జరగక అటు కొత్త రుణాలు మంజూరు కాక వారు ఇక్కట్లకు గురవుతున్నారు. మగ్గాల గుంతల్లో వొంగి మక్కుల్లో సత్తువలు పోయాయని, ఎగిసి ఎగిసి గుండె లయ తప్పి హృద్రోగుల్గా మారిపోయామని, అగ్గిపెట్టెలో చీరలు ఇనుమడింప చేసిన చేతులు నేడు దేహి అని యాచిస్తున్నాయని, దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్దరంగమైన చేనేత రంగం దీన స్థితికి చేరిందని, రుణాలు మాఫీ కాలే కొత్త రుణాలు మంజూరు కాకపోయే చేనేత కార్మికుడి ఆవేదన.. గద్వాల్ హ్యాండ్లూమ్ పార్క్ ముఖ్య లక్ష్యం: సుమారు 300 మంది చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించే లక్ష్యంతో, పుడూరు గ్రామం సమీపంలో ఈ హ్యాండ్లూమ్ పార్కును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. గద్వాల్ చీరలు, ముఖ్యంగా పట్టు మరియు కాటన్ జరీ చీరల ఉత్పత్తికి ఈ ప్రాంతం ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఇవి తేలికగా ఉంటూ, విభిన్న రంగులు, జరీ అంచులతో నేస్తారు.

**ప్రస్తుత పరిస్థితి:** గద్వాల్ హ్యాండ్లూమ్ పార్క్ పనులు దశాబ్దాలుగా నత్తనడకన సాగుతున్నాయి. ఇది కేవలం హామీగానే మిగిలిపోయిందని నివేదికలు తెలుపుతున్నాయి. 2008, 2018లో శంకుస్థాపనలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు సక్రమంగా జరగలేదు. ఈ పార్కు కోసం నిధులు మంజూరైనప్పటికీ, పనులు అడుగు ముందుకు పడలేదని, గందరగోళం నెలకొందని తెలుస్తోంది. పాత రుణాలు మాఫీ కాకపోవడం కొత్త రుణాలు మంజూరు కాకపోవడం బ్యాంకుల్లో కొత్త రుణాలు ఇవ్వడం లేదు గతంలో ముడి సరుకుల కొనుగోలు కోసం బ్యాంకులో వేల మంది అప్పు తీసుకున్నారు. ప్రస్తుతం ముడి సరుకుల ధరలు పెరిగాయి. కొనుగోలు చేద్దామంటే అప్పు దొరకడం లేదు అధికారులు స్పందించి రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మిషన్ భగీరథ పైపులైన్ లీకేజి... పట్టించుకునే వారే లేరు



వెల్దండ మార్చి 23 ( జనంసాక్షి ) : మండలంలో మిషన్ భగీరథ పైపులైన్ సమస్యలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. మండల పరిధిలోని కొత్త గేట్ సమీపంలో గత కొన్ని నెలలుగా పైపులైన్ లీకేజి కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం స్థానిక ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది.ప్రతిరోజూ లీక్ అవుతున్న తాగునీరు రోడ్లపై ప్రవహిస్తూ వృథాగా పోతుండగా,మరోవైపు గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. "ఒకవైపు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు ఇంత నీరు వృథా కావడం బాధాకరం" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజి కారణంగా రహదారులు చెడిపోవడంతో పాటు, ప్రయాణికులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రివేళల్లో ఈ ప్రాంతంలో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. సమస్యపై పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే అయినప్పటికీ, ఇలాంటి లీకేజీల వల్ల నీటి నష్టం జరుగుతుండడం ఆ లక్ష్యానికి విరుద్ధంగా మారింది. వెంటనే స్పందించి పైపులైన్ మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా... లేక సమస్య అలాగే కొనసాగుతుందా... అనే ప్రశ్నలు స్థానికుల్లో ఉత్కంఠ రేపుతున్నాయి.

# మహా పోరాట యోధుల వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం




నారాయణపేట మార్చి23 (జనం సాక్షి): భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 20 మంది రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడారు. భారతదేశమును పరాయి పాలన నుంచి విడిపించేందుకు తమ ప్రాణాలను తృణ ప్రాణంగా వదిలిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజు గురు సుక్దేవులని వారి ఆశయాల కోసం నేటి యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.

1928 సంవత్సరంలో హిందుస్థాన్ రిపబ్లికం అసోసియేషన్ను సోషలిస్టు పదాన్ని చేర్చి దాన్ని హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థగా మార్పు చేసిన అంశంలో భగత్సింగ్ యొక్క పాత్ర ప్రముఖమైనదని అన్నారు. ఆ తర్వాత సోషలిస్ట్ పదాన్ని రాజ్యాంగంలో చేర్చారని అన్నారు.భారతదేశంలో సోషలిజం రావాలని భగత్ సింగ్ కలలుగన్నారని అయితే నేటి పాలకులు భగత్ సింగ్ ను మాటల్లో పొగుడుతూ చేతుల్లో భగత్ సింగ్ ఆశయాలకు నీళ్ల వదులుతున్నారని విమర్శించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన దేశాలి భగత్ సింగ్ నేడు మరో రూపకంగా వస్తున్న సామ్రాజ్యవాద రూపం అమెరికా, ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇరాన్ పై దాడి చెస్తున్నాయని ఇరాన్లో అమాయకపు ప్రజలను, పసిపిల్లలను క్షిపనులతో దాడి చేసి హతమారుస్తున్నారని ఇది దారుణమని విమర్శించారు.ఇరాన్ పై దాడిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

ప్రపంచపు పోలీసులా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు విధానాల పైన ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కే కాశప్ప, రైతు సంఘం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, సిఐటియు జిల్లా నాయకులు నరహరి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మహమ్మద్ అలీ, గోటూర్ మల్లేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భీంరాజ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్కూరునూతన మజీద్ కార్యనిర్వహక కమిటీ ఎన్నిక

మల్దకల్ మార్చి 23 (జనంసాక్షి) జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామంలో ఈనెల 21వ తేదీన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎల్కూరు నూతన మజీద్ కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షునిగా ఎస్ మహబూబ్ బాషా,ఉపాధ్యక్షుడిగా హైదర్ సాబ్,కోశాధికారిగా ఎండి ఎండి రషీద్,మహబూబ్ లను ఎన్నుకోవడం జరిగింది.పాత కమిటీ సభ్యులు అవసరం లేకపోయినా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.వాటివల్ల ప్రార్థన చేయడానికి భంగం కలుగుచుండెను.కాబట్టి ముస్లిం సోదరులందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానించి సీసీ కెమెరాలను తొలగించడం జరిగింది.

# మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎంఈఓ



మల్దకల్ మార్చి 23 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం ఉమిత్యాల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారిఎన్. విజయభాస్కర్ సందర్శించారు. సోమవారం పాఠశాలలోని మధ్యాహ్న భోజనతనిఖీ చేసి,కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయాలని, మూడవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, విద్యార్థులకు వారంలో మూడుసార్లు కోడిగుడ్లు, ఆకుకూరలు కూరగాయలుతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల హెచ్ఎం వి.జ్యోతిని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం రాయడం నేర్పాలని,పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ప్రతిరోజు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన పథకం పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



## రైతు సంబరాలు

అయిజ జనం సాక్షి: అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో శ్రీ శ్రీ సత్యమాంబ జాతర రైతు సంబరాలు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. చిన్న తాండ్రపాడు సర్పంచ్ మహేశ్వరిసుధాకర్ గౌడ్ ఆహ్వానం మేరకు రైతు సంబరాల ఉత్సవాలో బండ లాగుడు పోటీలను ప్రారంభించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి. ఈ కార్యక్రమంలో సంకాపురం రాముడు, పోతుల మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిన్న హనుమంతు ,మాజీ సర్పంచ్ భద్రయ్య, కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి, మాజీ ఎంపిటిసి బింగిదొడ్డి రాముడు,రఘు గౌడ్, కేకే మల్లేష్, ఉప్పరి బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం బోర్డుపై.. ఆర్డీవో పేరు నమోదు

**- జనంసాక్షి వార్త కథనానికి స్పందన**




మల్దకల్ మార్చి 23 (జనంసాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డుపై అప్పిలేట్ అధికారి గద్వాల ఆర్డిఓ శ్రీనివాసరావు నమోదు చేశారు. గతంలోఅప్పిలేట్ అధికారి అలివేలు పేరును తొలగించి శ్రీనివాసరావు పేరు కాగితంపై రాసి అతికించారు. సోమవారం జనంసాక్షి దినపత్రికలో సమాచార హక్కు చట్టం బోర్డుపై ఆర్డిఓ బదిలీ అయిన అధికారి పేరు ఉండడంతో వార్తకు అధికారులు స్పందించారు.

## గ్రామ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- రాంపూర్ సర్పంచ్ శెట్టే కొమురయ్య**

**- సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

చేర్యాల (జనంసాక్షి) మార్చి 23 : గ్రామ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాంపూర్ సర్పంచ్ శెట్టే కొమురయ్య అన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో 6వ వార్డులోని సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ శెట్టే కొమురయ్య భూమి పూజ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమురయ్య మాట్లాడుతూ.. గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని,ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్ల నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సర్పంచ్ సూచించారు.గ్రామానికి అభివృద్ధి పనులు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు.గ్రామంలోని అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,బండారి అంజయ్య,పేవల్ల రాములు,బండారి సిద్దయ్య, బండారి సాయిలు,బీరయ్య, మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కొర్వోల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు




## - కె.పి.ఎల్ క్రికెట్ టోర్నీ విజేత జాన్సీ టీం

చౌటకూర్, మార్చి 23 (జనం సాక్షి):
కొర్వోల్ గ్రామంలో జరిగిన కొర్వోల్ ప్రీమియర్ లీగ్ (కె.పి.ఎల్) క్రికెట్ టోర్నమెంట్‌కు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపు కోసం నిరంతర శ్రమించాలని నిత్య జీవితంలో క్రీడలు, వ్యాయామాలు అతి ముఖ్యమని క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటార'ని తెలిపారు.

"క్రీడా స్ఫూర్తితో ఇంకా ఎన్నో మ్యాచ్‌లు ఆడి, మరింత ఎదగాలి. భవిష్యత్తులో ఎక్కడైనా అవసరం ఉంటే నా సహాయ సహకారాలు సేవలు ఎల్లప్పుడూ మీకు ఉంటానని తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ఈ టోర్నీలో రన్నర్‌గా సూర్యవంశీ టీం, విన్నర్‌గా జాన్సీ టీం విజేతగా నిలిచాయి. విజేతలకు మెమెంటోలు, శాలువాలు అందజేసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు సోహెల్, రామకృష్ణ, కొర్వోల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, ఉమ్మడి పుల్కల్ మండల మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ బాబు, మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, నాయకులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు ప్రారంభం

చిన్న శంకరంపేట్ మార్చ్ 23(జనం సాక్షి)
మండలంలోని గజగట్ల పల్లి గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గ్రామ అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు 10.00 లక్షలరూపాయలు జజ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేయడం జరిగింది ఇట్టి సీసీ రోడ్ పనులను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉపసర్పంచ్ రాజు,మాజీ సర్పంచ్ మీనా రవీందర్, పంచాయతీ కార్యదర్శి సంతోష్,వార్డు సభ్యులు కొండని పద్మనర్సాగౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పసులు చంద్రశేఖర్, గిర్కల యాదగిరి,కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శంకర్,సత్యనారాయణ, శివకుమార్, నరేష్ గౌడ్ తదితరులుగ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నంబూద్రి గుప్త**

చిన్న శంకరంపేట్ మార్చ్ 23(జనం సాక్షి)



జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కోమిరిశెట్టి నంబూద్రి గుప్త తెలిపారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పదవిని ఇచ్చిందన్నారు. ఇటీవల పార్టీ అధిష్టానం జిల్లా కార్యవర్గం ప్రకటించగాఅందులో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నంబూద్రి గుప్తను జిల్లా కార్యదర్శిగా నియమిoచారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనందుకు నంబూద్రి గుప్తా మాట్లాడుతూ తను 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని అందుకు తగిన ఫలితంగా తనకు జిల్లా పదవి ఇవ్వడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలో అప్పటి రామాయంపేట నియోజకవర్గంలో టి అంజయ్య ఎమ్మెల్యే గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్య మంత్రిగా పనిచేసినప్పటినుండి పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశామని ఎందరో ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించేందుకు కృషి చేయడమే కాకుండా కాంగ్రెస్ అంటేనే వెల్దుర్తి మండలం కంచుకోటగా ఉండేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్ల గెలుపులో కీలకంగా పనిచేశానని తాను పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.

## అబద్ధాల అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి

**- బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి**



నంగునూర్, మార్చి 23, (జనం సాక్షి) : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద బీఆర్ఎస్వి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటకు నిధులు విడుదల చేయకుండా, అబద్ధాలతో జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్వి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, పట్టణ సమన్వయ కర్త ఇరుగంటి రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం సీఎం సభాస్థలిని శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. అయితే భారీగా మోహరించిన పోలీసులు నాయకులను సభా ప్రాంగణంలోకి అనుమతించకుండా అడ్డుకున్నారు. నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కెసిఆర్, హరీష్ రావు కృషి వల్ల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ స్థాపించబడిందని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం ప్రారంభోత్సవానికి మాత్రమే వచ్చారని, కానీ ఎటువంటి కొత్త నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. బిఆర్ఎస్వి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి నంగునూర్ మండల సమన్వయకర్త తప్పేట పర్శరాములు దాసరి రమేష్ రంగు చింటు , గఫూర్, కిరణ్ గౌడ్ ఇరుగంటి రమేష్ పెర్క మధు అనిల్ రెడ్డి, శ్రవణ్ గౌడ్ ,మద్దూరి రాజు ,సంపంగి శ్రీకాంత్, రజినీకాంత్ ,నాగరాజు యాదవ్, లక్కీ ప్రభాకర్ ,బింగి విజయ్, రాజు , కొరివి తిరుపతి, సుందు పర్శరాములు, సారయ్య,భాను, సాయి,చింటు గౌడ్, అరవింద్ , సోహెల్, చిన్న,ఆకుల రాజు, వంశీ,శ్రీను,రాజు,కుమార్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా తయారీలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**మెదక్ ఆర్డిఓ రమాదేవి**



మెదక్ , మార్చి 23 ( జనం సాక్షి ): రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. మెదక్ మండలంలో 64 పోలింగ్ స్టేషన్లకు గాను 64 మంది బూత్ లెవెల్ అధికారులు, హాజరయ్యారని తెలిపారు. అనంతరం ఓటర్ జాబితా తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఫారం -6, 7, 8ల ప్రాధాన్యత, ఓటర్ల నమోదు విధానం, ఓటర్ జాబితాలో కచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం, ఎన్నికల నియమావళిపై అవగహన వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ మహేందర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం

**- మండల కార్యదర్శి కే.రాజయ్య,**




కొండాపూర్ మార్చ్ 23 జనం సాక్షి
మండల కేంద్రం ఆఫీస్ లో సీపీఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమన్నీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాజయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాటంలో భావి తరాలకు దిక్సూచిగా నిలిచిన భగత్ సింగ్ ఈరోజు స్థానిక సిపిఎం ఆఫీసులో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ల 95 వర్ధంతి సందర్భంగా వాళ్ళ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. ప్రజలందరూ సామరస్యంతో మానసిక బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భగత్ సింగ్ భావించాడన్నారు. భగత్ సింగ్. స్వాతంత్ర్యం అంటే అధికార మార్పిడి కాదని ఒక మనిషిని ఇంకో మనిషి, ఒక జాతిని ఇంకో జాతి దోపిడీ చేసే వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడమేననీ అమెరికా ఉద్ధొన్మాదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలన్నారు. సిపిఎం మండల కమిటీసభ్యులు బాబురావు, ఆసిఫ్ అలీ, నాయకులు అనిల్,వెంకన్న, అంజయ్య,కిషన్,రవి పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జితేష్ కుమార్‌కు పీహెచ్.డీ.

పటాన్చేరు మార్చి 23(జనం సాక్షి)
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# 574 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాధీనం

**రూ.2.87 కోట్ల విలువ గల గంజాయి పట్టివేత**
**అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్**
**కియా సోనేట్ కారు, డీసీఎం,287 గంజాయి ప్యాకెట్లు సీజ్**

**సంగారెడ్డి ప్రతినిధి మార్చు 23( జనం సాక్షి ) :** అక్రమంగా తరలిస్తున్న 574 కిలోల నిషేధిత ఎండు గంజాయిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సోమవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సదాశివపేట ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్ సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు సదాశివపేట బైపాస్ రోడ్డు లో సంగారెడ్డి వైపు నుండి వస్తున్న కియా సోనేట్ కారు ఎంహెచ్ 31ఈసీ 0998, డిసియం, ఎం.హెచ్ 45ఏపీ 4313, గల వాహనాలను తనిఖీ నిర్వహించగా డిసియంలో 287-ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు 2.87 కోట్ల రూపాయలు ఉంటుంది. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, క్రైమ్ నెంబర్ 151/2026 సదాశివపేట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఎపింకు, పప్పు దలాయి, నారాయణ ప్రసాద్ బెహ్రా లను



అదుపులోకి తీసుకున్నారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్ నాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సదాశివపేట ఇన్స్పెక్టర్ వెంకటేశం, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# అదనపు అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**రాజేంద్రనగర్,మార్చి23(జనంసాక్షి) :** అత్తాపూర్ సర్కిల్ 20 పరిధిలోని నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అత్తాపూర్ ఉప కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు. సోమవారం పరమారెడ్డి హిల్స్ ఫేజ్2 ప్రాంతంలో అనధికార నిర్మాణాలపై జిఎచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం తనిఖీలు నిర్వహించి, భవన అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన ఐదు భవనాలపై చర్యలు తీసుకుంది. అనుమతి లేకుండా అదనపు అంతస్తులు నిర్మించడం, సెల్లార్, పెంట్ హౌస్‌లు ఏర్పాటు చేయడం, సెట్‌బ్యాక్‌లు పాటించకపోవడం వంటి ఉల్లంఘనలు గుర్తించి, ప్లాట్ నం.12, 32, 6 ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై డెమోలిషన్ చర్యలు చేపట్టగా, ప్లాట్ నం.57, 42లోని భవనాలను సీజ్ చేశారు.

# ప్రభుత్వానికి అమ్మిన భూమిని మరొకరికి అమ్మిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన భూసారెడ్డిపల్లి గ్రామ ప్రజలు



**సంగారెడ్డి (జనంసాక్షి) :** గతంలో ప్రభుత్వానికి అమ్మిన భూమిని తిరిగి మరొకరికి అమ్మిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బుసారెడ్డి పల్లి గ్రామస్తులు సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ సంగారెడ్డి రెవెన్యూ డివిజన్ అధికారికి పిలిచి ఫిర్యాదు చేసిన భూమిపైన విచారణ చేసి న్యాయం చేయమని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లామునిపల్లి మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామంలో గలా భూమి సర్వేనెంబర్ 127 లో గల మొత్తం భూమి 18 ఎకరాల 32 గుంటలు ఉందన్నారు. ఇట్టి భూమి పట్టేదారులు 1.బగిలి మల్లారెడ్డి 2. బాగిలి గంగారెడ్డి 3. బాగిలి నరసింహారెడ్డి లు ఉన్నారని తెలిపారు. ఇట్టి భూమి సింగురు ప్రాజెక్టులో మునిగిపోయిన భూసారెడ్డిపల్లి గ్రామ ప్రజల కోసం ఇంటి స్థలాల కోసం ప్రభుత్వము డబ్బులు చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు . కొనుగోలు చేసిన భూమి 17 ఎకరాల ఆరు గుంటలు ఉండగా మిగిలిన భూమి 1 ఎకరా 26 గుంటలు గా రికార్డులో నమోదయి ఉన్నదని తెలిపారు . కానీ బాగిలి మల్లారెడ్డి, బాగిలి గంగారెడ్డి, బాగిలి నరసింహారెడ్డి వీరికి ప్రభుత్వము డబ్బులు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, మరియు వారి యొక్క వారసులు అయినటువంటి బగిలి చంద్రకళ ,బాగిలి మీనాక్షి, బదిలీ ఇంద్రసేనారెడ్డి, బగిలి మల్లారెడ్డి ,బాగిలి నరేందర్ రెడ్డి, బగిలి అంజిరెడ్డి తిరిగి భూమిని ఇతరులకు అమ్మడం జరిగిందన్నారు. ఈ భూమి గతంలో వారి యొక్క తండ్రులు అమ్మడం జరిగిందని మల్లి వాళ్లకు తెలిసి ఇతరులకు అమ్మడం ఇది చట్ట విరుద్ధం కానీ రెవెన్యూ అధికారులు ఆ యొక్క భూమిని రికార్డులో నుండి తొలగించకపోవడం వల్ల వీళ్లు ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అమ్మడం చట్ట విరుద్ధం కాబట్టి మేము ఆ భూమికి సంబంధించిన పత్రములు అన్ని సమర్పించి కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంకటేష్ స్పందించి ఎంక్వయిరీకి ఆదేశించినట్టు తెలిపారు. అక్రమంగా అమ్మిన వ్యక్తుల పైన చట్టపరంగా క్రిమినల్ కేసు రిజిస్ట్రేషన్ చేసి వాళ్ల మీద చర్య తీసుకోవాలని బుసారెడ్డిపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఐశ్వర్య గణపతి ఆలయ నిర్మాణానికి శ్రీకారం : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి





**జడ్చర్ల (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామంలోని చారిత్రక ఏకశిలా ఐశ్వర్య గణపతి విగ్రహానికి భవ్యమైన ఆలయాన్ని నిర్మించనున్నట్లు మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్లలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దపు చాళుక్యుల కాలం నాటి అత్యంత పురాతన గణపతి విగ్రహాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గతంలో ఒక ట్రస్ట్ ముందుకు వచ్చినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంతో, తానే స్వయంగా బాధ్యత తీసుకుని 6 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ప్రధాన విగ్రహం చుట్టూ గణేశుని 32 రూపాల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని, ప్రజల సహకారంతో త్వరలోనే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పనులు ప్రారంభిస్తామని వివరించారు.

# బైక్ ఢీకొట్టడంతో సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు మృతి

**మహమ్మదాబాద్ జనంసాక్షి :** బైకు బైక్ ఢీకొనడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మృతి చెందినఘటన, మహమ్మదాబాద్ మండలంలోని, గాధిర్యాల్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. గాధిర్యాల్ గ్రామానికి చెందిన,హరిజన్ హన్మయ్య, అనేవ్యక్తి మేస్త్రిరి పని చేస్తూ కుటుంబాన్ని పోషించే వాడు. సోమవారం నాడు మధ్యాహ్నం సమయంలో మహ్మదాబాద్ నుండి తిరిగి వస్తుండగా ఓరోడ్డుపై ఉన్న క్యాంటీన్ దగ్గర భోజనం చేయడానికి వెళు తుండగా మొకర్లబాద్ దేశాయిపల్లి మార్గమధ్యలో అతివేగంతో వచ్చిన TG0685532,నెంబర్ గల యూనికాన్ బైక్ ఢీకొట్టడంతో తలకు కాళ్లకు తీవ్ర గాయాలుయ్యాయి.అంబులెన్స్‌లో వైద్యంకోసం తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి ఆరోవార్డ్ మెంబర్‌గా భారీ మెజారిటీతో గెలిచాడు బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పం చ్, అభ్యర్థికి కీలకపాత్ర పోషించాడని గ్రామస్తులు తెలిపారు.

# చెక్ పోస్టు వద్ద గోవా మద్యం పట్టివేత



**కృష్ణ (జనంసాక్షి) :** కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని 167 సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద సోమవారం వాహనంలో అక్రమంగా గోవా మద్యం తరలిస్తుండగా తనిఖీలో 5.35 లీటర్లు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్ల డిటిఎఫ్ మహబూబ్నగర్ సిఐ కవిత చెక్ పోస్ట్ ఎక్సైజ్ ఎస్సై శంకర్, కానిస్టేబుల్స్,, పాల్గొన్నారు.




# అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్ పొందడంపై భగ్గుమన్న ఎమ్మార్పీఎస్

### జంగారెడ్డిపల్లి గ్రామంలో నిరసన వ్యక్తం చేసిన దళితులు

**తలకొండపల్లి, మార్చి 23(జనంసాక్షి):** మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దాసరి కులస్తుడైన పసుల మల్లేష్ అక్రమంగా ఎస్సీ కుల ధృవీకరణ పత్రం పొందడం పట్ల సోమవారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ,లు హాజరై మాట్లాడారు.బిజెపి ముసుగులో పనిచేస్తున్న మతత్వ్వ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి దాసరి కుల నాయకులతో కలిసి ఎస్సీలకు రావలసిన హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.వెనుకబడిన తరగతులకు చెందాల్సిన రిజర్వేషన్ ఫలాలను దొంగ చాటున వేరొకరు పొందడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.జంగారెడ్డిపల్లి గ్రామంలో బీసీ కులానికి చెందిన దాసరి మల్లేష్ అక్రమంగా ఎస్సీ కుల సర్టిఫికెట్స్ పొంది సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు.న్యాయంగా ఎస్సీలకు దక్కాల్సిన పదవిని అక్రమ పద్ధతిలో పదవిని పొందడం దళితులకు దక్కాల్సిన హక్కులను కాలరాయడమేనని విమర్శించారు.ఎస్సీ లకు దక్కాల్సిన హక్కులను బీసీ(ఏ) కులానికి చెందిన దాసరి మల్లేష్ అక్రమంగా పొందడం పట్ల చిత్తశుద్ధి గనక ఉంటే ఎస్సీల పక్షాన పరిరక్షణ సమితి పనిచేయాలని సూచించారు.దాసరి కులాన్ని అడ్డం పెట్టుకొని హొలియా దాసరి అంటే మాకే వర్తిస్తుందని అధికారులను తప్పుదోవ పట్టించి ఎస్సీ సర్టిఫికెట్ పొందడం పట్ల రెవెన్యూ అధికారులు స్పందించి నిజ నిర్ధారణ కమిటీ వేసి ఎస్సీ కులధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తప్పుడు మార్గంలో చట్టాన్ని అతిక్రమించి ఎస్సీ సర్టిఫికెట్ పొందిన మల్లేష్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిచో దళితుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తుడుం శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు దరువుల రామచందర్,కొప్పు యాదయ్య మాదిగ,సంజీవ మాదిగ,మీసాల బాలస్వామి,ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు దర్వుల గోపాల్,మీసాల రాములు, మహేష్,శివ,మీసాల శివ,మీసాల పరమేష్, కృష్ణ,బక్కయ్య,మైసయ్య, గిరి, సిరసనగండ్ల కృష్ణయ్య,చెన్నయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కట్న వేధింపుల మరణం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**సంగారెడ్డి, మార్చు 23 (జనంసాక్షి) :** కట్న వేధింపుల మరణం కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించారు. వివరాలలోకి వెళితే పటాన్ చెరువు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 11/2020, సెక్షన్ 304 (బి) ఐపీసీ కింద నమోదైన కేసులో నిందితుడు గువ్వల రాజశేఖర్ రెడ్డి కి 2016 సంవత్సరంలో పటాన్ చెరువు నివాసితురాలు శ్రీలత వయస్సు (29) సంవత్సరాలుతో తో వివాహం జరిగింది. అదనపు కట్నం కోసం తరచూ తన భార్యతో గొడవపడి, ఆమెను కొట్టేవాడు. దీంతో ఆమె తల్లిదండ్రులు పలుమార్లు చెప్పిన తీరుమారకుండా ఆమెను వేదించగా మనస్తాపానికి లోనైనా మృతురాలు శ్రీలత తేది 12.01.2020 నారు తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందింది, ఆమె మరణానికి కారణం నిందితుదు గువ్వల రాజశేఖర్ రెడ్డి అని నేరం ఋజువైనంది. ఈ కేసును విచారించిన సంగారెడ్డి జిల్లా 2 వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి పి.పి.పి. కృష్ణ అర్జున్ నిందితుడు గువ్వల రాజశేఖర్ రెడ్డి, జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో 1 నెల సాధారణ కారాగార శిక్ష విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా ప్రభుత్వం తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వి పాటిల్, దర్యాప్తు అధికారి రాజేశ్వర్ రావ్ డిఎస్పీ, ప్రస్తుతం ఎస్.హెచ్.ఓ వినాయక్ రెడ్డి, కోర్టు సిబ్బంది సి.డి.ఓ ప్రసన్న లక్ష్మి, రాజశేఖర్, లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ, ఎస్.ఐ. తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.